RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 62 | శనివారం 20. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

# విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపిస్తున్నాం

## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

- విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లు
- విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు
- నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ
- గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం రేవంత్ ప్రారంభం
- 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మ బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం



హైదరాబాద్: విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మ బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలి. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

# కాంగ్రెస్ సినిమాకు ఇంటర్వెల్..

## ఫస్టాఫ్ అట్టర్‌ఫ్లాప్

- మల్కాజ్‌గిరి రౌడీలకు భయపడొద్దు..
- కార్యకర్తలకు అండగా ఉంటాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కార్యకర్తలపై ఏ చిన్న కేసు పెట్టినా విడిపించుకుంటాం
- అడ్డగోలు మాటలు చెప్పి నోటికొచ్చిన హామీలిచ్చిన కాంగ్రెస్
- 100 రోజుల్లోనే 420 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 900 రోజులు అయింది.



హైదరాబాద్: తమ పాలనలో రెప్పపాటు కూడా కరెంట్ పోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజ్‌గిరిలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్, భాజపాను నమ్మలేదన్నారు. "కాంగ్రెస్ సినిమాకు ఇంటర్వెల్ అయిపోయింది. ఫస్టాఫ్ పాలన అట్టర్‌ఫ్లాప్. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పాలనను తిట్టుకోనివాళ్లు లేరు. తులం బంగారం, రైతులకు రూ. 15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని గ్యారెంటీ కార్డు కూడా ఇచ్చారు. ఇప్పటికే 900 రోజులు అయింది. హామీలు నెరవేరాయా? వాటి గురించి రేవంత్‌ను అడిగితే నోటికొచ్చినట్లు తిడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

# రాహుల్ గాంధీ కాబోయే ప్రధాని

- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గాంధీ భవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- "హోప్ ది నేషన్" జాతీయ ఓబీసీ ఇంటెలెక్చువల్ ఫోరం, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ రచించిన కులగణనకు సంబంధించిన డేటా ఆవిష్కరించారు





# PUBLIC NOTICE

**Date: 19 June 2026**

This is to inform the general public that **M/s. Vijetha Manpower Consultancy**, holding License No. **B-1771/TEL/PART/100/5/10020/2022** issued by the Ministry of External Affairs, Government of India, has decided to close its branch office with effect from **19-06-2026**.

**The branch office address is as follows:**
**H. No. 1-80/1/C, Thippannapet,**
**Mandal & District Jagtial,**
**Telangana State – 505327.**

Any person having any claim, objection, or grievance against the Managing Director, Owner, or Managing Partners of the consultancy must submit the same in writing within **30 days** from the date of publication of this notice.

After the expiry of the said period, no claims shall be entertained. Copies of such claims, if any, may also be sent to:

**The Inspector General of Emigrants**
Ministry of External Affairs
Room No. 3308, 3rd Floor
Kartavya Bhawan-3, Janpath Road
New Delhi – 110001

Further, it is hereby informed that from the date of publication of this notice, the organization shall not be responsible for any dealings, transactions, or associations made by any individuals in its name.

**Registered Office Address:**
M/s. Vijetha Manpower Consultancy
7-8-110, Market Area, Gandhinagar
Rajanna Sircilla, Telangana – 505301

**Authorized Signatory**
**M/s. Vijetha Manpower Consultancy**




# అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు

- సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశం
- చిక్కడపల్లి పోలీసులు ఏ11 నిందితుడిగా బన్నీ
- ఇప్పటి వరకు 19 మందికి సమన్లు జారీ
- ఇప్పటికే 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు ఛార్జిషీట్ దాఖలు

# పాలన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- రుంధతి నగర్‌లలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రం తనిఖీ
- ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాలన కేంద్రాల్లో చేర్చుకోవచ్చు
- అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను ప్రతి కుటుంబం వినియోగించుకోవాలి




హైదరాబాద్ తెలంగాణ వాణి)

పాలనా కేంద్రాలను ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం పరిధిలోని రక్షాపురం, అరుంధతి నగర్‌లలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు మంత్రి కేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన విద్యా విభాగాలు, పోషకాహార కార్నర్, ఆరోగ్య పర్యవేక్షణ విభాగం, విశ్రాంతి గది, చిన్నారుల ఆట స్థలాలు, అభ్యాస వనరులను పరిశీలించారు. క్రెచ్ సిబ్బంది నిర్వహిస్తున్న కార్యకలాపాలు, చిన్నారుల అభ్యాస కార్యక్రమాల ప్రదర్శనలను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎస్‌బీఐ ఫౌండేషన్ మద్దతుతో మొబైల్ క్రెచెస్ సంస్థ భాగస్వామ్యంతో అమలు చేస్తున్న "ఎస్‌బీఐఎఫ్ ముస్కాన్ ప్రొవైడింగ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ త్రూ మోడల్ అంగన్‌వాడీ కమ్ క్రెచెస్" ప్రాజెక్టు కింద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రాంతాలు, శ్రామిక కుటుంబాలు, అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు పాలన కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. పిల్లల సంరక్షణ బాధ్యతల కారణంగా అనేక మంది మహిళలు ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని, అలాంటి పరిస్థితులను అధిగమించేందుకు కేంద్రాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.



# ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కు : సుప్రీం కోర్టు

పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. నిర్దేశించిన ఫుట్‌పాత్‌పై నడవడం పౌరులందరికీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొంది. వాహనాల రాకపోకల కన్నా ఫుట్‌పాత్‌లపై నడిచే వారికే అధిక ప్రాధాన్యత ఉంటుందని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూకర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. పాదచారుల భద్రతకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది.

# రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## ఇకపై ఎకరానికి రెండు యూరియా బస్తాలు మాత్రమే

### మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు

కేంద్రం ఆదేశాల మేరకే పంటలను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని, వెంటనే రైతాంగానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ సర్కార్ రైతాంగం పట్ల అవలంభిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



## భారతావనికి రాహుల్ గాంధీ సేవలు అవసరం



**మందమర్రి జూన్ 19 (తెలంగాణ వాణి విలేకరి)**
భావి భారత ఆశాదీపం రాహుల్ గాంధీ సేవలు భారతా వనికి ఎంతైనా అవసరమని కాంగ్రెస్ డి సి సిఅధ్యక్షులు రఘునాధ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ఎస్ సి సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మందమర్రి పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యం లో రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు రఘు నాథ్ రెడ్డి పాల్గొని విద్యా ర్థులతో కలిసి కేకు కట్ చేసి, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా దేశం లోని వివిధ ప్రాంతాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూత నోత్సా హం కలిగించారని, తెలంగాణలో అధికారం చేపట్టడంలో భారత్ జోడో యాత్ర కీలక పాత్ర పోషిం చిందని తెలిపారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఓట్ చోరీతో అధికారం చేపడుతూ, రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, ఓట్ చోరీతో పాటు సీట్ చోరీకి పాల్పడుతూ ప్రతిపక్షా లను అణిచివేసే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసి ఈ డి, సి బి ఐ పేరుతో నాయకు లను బెదిరింపులకు గురి చేసి పార్టీలను కూడా చోరీ చేస్తున్నారని తెలిపారు. ఈ దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, వారు ప్రధాని పదవి చేపట్టేవరకు ప్రతి ఒక్క కార్యకర్త కూడా శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా,పట్టణ కమిటీ నాయకులు, యూత్, మహిళా, మైనారిటీ, సేవా దళ్ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, బూత్ ఇంఛార్జ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డి జూన్ 19 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజానాయకులు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడినాయి. ఎల్లారెడ్డి శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ ఆదేశానుసారం శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్, సర్పంచులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అలాగే అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు బెంచీల వితరణ

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూన్ : 19 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
పట్టణంలోని బాలాజీనగర్ లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేసిన బెంచీల వితరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. పాఠశాలలోని సుమారు 120 మంది విద్యార్థులకు సరిపడా బెంచీలను స్టోన్ హై స్కూల్ మేనేజ్మెంట్ ఆర్థిక సహకారంతో (ఫండింగ్) బాలవికాస్ సంస్థ ఈ బడికి గిఫ్ట్‌గా అందజేసింది. పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. లక్ష్మి రెడ్డి , సంస్థ డైరెక్టర్ సైదిరెడ్డి, వివిధ సెక్టార్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మీసన్ పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ కిట్స్‌ను పంపిణీ చేసిన దాత ఏగుల శ్రీనివాస్

**ఎల్లారెడ్డి జూన్ 19 తెలంగాణ వాణి ప్రతినిధి**





ఏం పి పి ఎస్ మీసానపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మీసానపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ ఏగుల శ్రీనివాస్ జి పి ఓ గ్రామ పాఠశాలలో చదువుతున్న 30మంది విద్యార్థులకు నోటుబుక్స్, పెన్స్,పెన్సిల్స్, ఏరేజర్స్,ఎగ్జామ్ పాడ్స్ లను స్థానిక సర్పంచ్ బోండ్ల మైసయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విలువలతొ కూడిన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న గ్రామస్తులందరూ తమ పిల్లలందరినీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం సంతోషాకరమైన విషయం అని..కష్టపడి చదివి భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గులాం షాకీర్ మరియు ఉపాధ్యాయ బృందం కలిసి దాతలు ఏగుల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి విద్యార్థుల తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోండ్ల మైసయ్య మాట్లాడుతూ మా మాటమీద నమ్మకముంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందుతుందని పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మద్దూరి బాగయ్య స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇష్రత్ ,స్వాతి, కారోబార్ అనిల్,వాటర్ మెన్ మహెందర్ ,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జూన్ : 19 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బజారత్నూర్ మండలం గులాబ్ తండాలో 'బాల వికాస ఫౌండేషన్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ పనితీరును, నీటి శుద్ధి ప్రక్రియను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు కలుషిత నీరు త్రాగడం ద్వారా అనారోగ్యం బారిన పడుతున్నారని, ఆర్వో ప్లాంట్ ద్వారా లభించే శుద్ధి చేసిన నీటిని వినియోగించుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను పూర్తిగా అరికట్టవచ్చని, తద్వారా




ప్రజల ఆరోగ్యం మెరుగవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ప్లాంట్ల ఏర్పాటు ఎంత ముఖ్యమో, వాటి నిరంతర నిర్వహణ అంతే ముఖ్యమని అధికారులకు సూచించారు. ప్లాంట్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరాయంగా ప్రజలకు నీరు అందేలా స్థానిక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం, విద్యార్థుల భద్రతకు, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే బజారత్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన కాంపౌండ్ గోడను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి సింగారెడ్డి, శ్రీలక్ష్మి రెడ్డి, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ లక్ష్మి భాయి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

**నిర్మల్, జూన్ 19(తెలంగాణ వాణి ప్రతినిధి)**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీసీ లో భాగంగా ఆయన మాట్లాడుతూ, అన్ని జిల్లాలలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ, తిరిగి స్వీకరణ, తదితర అంశాలను పకడ్బం దీగా చేపట్టాలన్నారు. బూత్ లెవెల్ అధికారులకు తప్పనిసరిగా అన్ని అంశాలపై అవగాహన ముఖ్యమన్నారు. జిల్లాల వారిగా




ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు చేపట్టిన చర్యలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాల వివరాలు కలెక్టర్ల ద్వారా తెలుసుకున్నారు. ప్రక్రియను మొత్తం కలెక్టర్లు, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ వీసీ లో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మొత్తం పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ప్రక్రియకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని వివరించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వాతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్

**నిర్మల్, జూన్ 19(తెలంగాణ వాణి ప్రతినిధి)**
భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, జిల్లాల్లో భూధార్ సర్వే చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సర్వేయర్లను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, అలాగే భూభారతి దరఖాస్తులను నిర్ణీత 60 రోజుల గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, భూధార్



సర్వే నిర్వహణకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, సాదాబైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహమూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో అడ్డగోలు ఫీజుల దోపిడీని అరికట్టాలి



**వనపర్తి : జూన్ 19, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
: వనపర్తి జిల్లాలో ప్రైవేటు పాఠశాలల అడ్డగోలు ఫీజుల దోపిడీని అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ జనసమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎండి. ఖాదర్ పాష జిల్లా కలెక్టర్ ను కలిసి పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేస్తూ అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నాయి. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోంది.?పాఠశాలల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారాలు, టై, బెల్టులను మార్కెట్ ధరల కంటే రెట్టింపు ధరలకు విక్రయిస్తూ విద్యను పూర్తి వ్యాపారంగా మార్చివేశారు. ఎలాంటి రశీదులు ఇవ్వకుండా అడ్మిషన్ల పేరుతో, డొనేషన్ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ నిరుపేద కుటుంబాల నడ్డి విరుస్తున్నారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేటు విద్యాసంస్థలు ఇంతలా రెచ్చిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ కింది చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు.?జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు గాను విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక తనిఖీ కమిటీలను (టాస్క్‌ఫోర్స్) ఏర్పాటు చేయాలి.?ప్రభుత్వ జీవోలను, నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.పాఠశాలల ఆవరణలో కమర్షియల్ గా పుస్తకాలు యూనిఫారాలు అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలి.జిల్లాలోని వేలాది మంది విద్యార్థుల తల్లిదండ్రుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడికి అడ్డుకట్ట వేసేలా విద్యాశాఖను ఆదేశించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతారామ్ నాయక్, రతన్ నాయక్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**జూలూరుపాడు: జూన్ 19 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జూలూరుపాడు ఎస్‌హెచ్‌ఓ జినత్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌డీపీఎస్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి పాఠశాల జోన్ ప్రాంతాల సమీపంలోని పాన్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేసి, చట్టపరమైన నిబంధనలను వివరించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూలూరుపాడ్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం, భవిష్యత్తుపై పడే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ56వ జన్మదిన వేడుకలు

**రాజపేట జూన్: 19(తెలంగాణ వాణి విలేఖరి)**
రాజపేట మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ ఎసిసి మాజీ అధ్యక్షుడు లోక్సభ ప్రతిపక్ష నాయకులు బావి భారత ప్రధాని 56వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజపేట మండల నాయకులు సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భైంసాలో రాహుల్ గాంధీ బర్త్‌డే వేడుకలు

**నిర్మల్ - భైంసా: జూన్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముధోల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ,సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని కొనియాడారు. దేశ ప్రజలకు మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

### వరంగల్ పోలీస్ కమిషనర్.

**హనుమకొండ జూన్ 19 (తెలంగాణ వాణి టౌన్)**




ఆదివారం జరిగే నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ఈ నెల 21వ తారీకు జరిగే నీట్ పరీక్ష సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయబడతాయని. ఈ ఉత్తర ప్రకారం పరీక్ష జరిగే 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా గుమి కూడటం, సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించబడ్డాయని, అలాగే పరీక్షా జరిగే పరిసరాలలో పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని. ఈ ఉత్తర్వులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగు తుందని. ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడ తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## అంగన్వాడీ చిన్నారులకు ప్రభుత్వ దుస్తులను పంపిణీ చేసిన సర్పంచ్ కోర్సా రమేష్



**జూలూరుపాడు : జూన్ 19 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండల పరిధిలో ఉన్న అనంతారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందజేసిన దుస్తులను చిన్నారులకు పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్, ఉప సర్పంచ్ కుంజా రవికుమార్ పాల్గొని చిన్నారులకు దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు. చిన్నారులు కొత్త దుస్తులు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్‌లో అడ్మిషన్లు పూర్తి.. "నో అడ్మిషన్" బోర్డు ఏర్పాటు






**తెల్లాపూర్ జూన్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా ఆర్సీ పురం మండలంలోని జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి అన్ని సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయి. దీంతో పాఠశాల ఆవరణలో "నో అడ్మిషన్" బోర్డును ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాలలో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపట్టిన చర్యలు, విద్యార్థులు సాధించిన విశేష విజయాలతో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో అడ్మిషన్లు నమోదయ్యాయి. ఫలితంగా అందుబాటులో ఉన్న అన్ని సీట్లు పూర్తిగా నిండిపోయాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి. భాస్కర్ మాట్లాడుతూ, పాఠశాలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సీట్లు పూర్తిగా భర్తీ కావడంతో కొత్త అడ్మిషన్లు ఇవ్వడం సాధ్యం కాదని, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచేందుకు ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, జూన్ 19 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
కాంగ్రెస్ అగ్రనేత, లోక సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లోని లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ డివిజన్ సర్వసభ్య సమావేశం

- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో
- నూతన డివిజన్ కార్యవర్గ ఎన్నిక






**చౌటుప్పల్, జూన్ 19 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సందర్భంగా చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ డి.ఎస్. మల్లికార్జున మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు 24 గంటలు ప్రజలకు నిరంతరాయంగా సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, విధి నిర్వహణలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యుత్ ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్నారని, ఉద్యోగుల హక్కులు, సంక్షేమం మరియు సేవా సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి, జిల్లా కార్యదర్శి అమర్నాథ్, చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ డి.ఎస్. మల్లికార్జున, ఏ ఓ మాదా జానయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి. వెంకటేష్, అదనపు కార్యదర్శులు పి. తిరుమలయ్య, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, ట్రెజరర్ సురేష్, ఆదనపు కార్యదర్శి నోముల యాదయ్య చౌటుప్పల్ మరియు భువనగిరి డివిజన్ కార్యవర్గ సభ్యులు, డివిజన్ సభ్యులు, లీడర్లు, సెక్షన్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూధార్ సర్వే..భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి
- రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్







**జగిత్యాల: జూన్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని,సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని,రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో కొనసాగుతున్న నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఎడి కిషన్ ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**వీణవంక, జూన్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విశేష ఆదరణ పొందిందని పేర్కొన్నారు. యువత, రైతులు,




కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా రాహుల్ గాంధీ దేశ ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని నాయకులు తెలిపారు. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# నాలా కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు పిర్యాదు

**మాజీ కార్పొరేటర్**
**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 19(తెలంగాణవాణి విలేకరి )**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నెం. 21లో గల ప్రభుత్వ భూమిలో ఆకృతి కన్స్ట్రక్షన్ అనే నిర్మాణ సంస్థ నాలాను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయమై కఠిన చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ భూములను, చెరువులను, నాలాలను పరిరక్షిస్తామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ ఆక్రమణలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా, గ్రామ ప్రజలకు ఎంతో ముఖ్యమైన శ్మశానవాటిక ప్రాంతాన్ని చెరువు నీటి ప్రవాహానికి



ఉపయోగపడే సహజ నాలాను కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. నాలా ఆక్రమణల కారణంగా భవిష్యత్తులో భారీ వర్షాల సమయంలో వరద ముప్పు ఏర్పడి పరిసర కాలనీలు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. చెరువులకు నీటి ప్రవాహ మార్గాలు మూసివేయబడటం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని అధికారులు వెంటనే స్థల పరిశీలన నిర్వహించి, ప్రభుత్వ భూమి, నాలా శ్మశానవాటికపై జరిగిన ఆక్రమణలను తొలగించి అసలు స్థితిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో గ్రామస్తులు స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని గంగాధర్ రెడ్డి తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్ చెరు, జూన్ 19, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంఘం తెల్లాపూర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ రంగ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం కోసం అతి త్వరలో స్థలం కేటాయిస్తానని హామీ



ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరపున ప్రతి కార్మికుడు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్



మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీశైలం, దయాకర్, శ్రీ పాల్ రెడ్డి, నాగరాజు, సాగర్, హర్ష, ఇంద్రారెడ్డి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దిక్షకు సంగిభావం తెలిపిన బీఎస్పీ నాయకులు

**మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి,**
**జమ్మికుంట, జూన్ 19, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
గత రెండు రోజులుగా రాష్ట్రం వ్యాప్తంగా చేపడుతున్న మున్సిపల్ కార్మికుల డిమాండ్ ల కోసం రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ లు 16 , 600 రూపాయలు ఉన్న నెల సరి జీతాన్ని కనీసం 26, 000 రూపాయలకు పెంచాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి, కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిచేస్తే దహన సంస్కారాలకు 30



వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూం/ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, సానిటరీ కార్మికులకు రక్షణ వస్తువులు ఇవ్వాలని, కార్మికులకు 8 గంటలు మాత్రమే పని కుదించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను నెరవేర్చని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి గరిగే చంద్రయ్య (విశ్రాంతి ఉపాధ్యాయులు), జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కోరే రంజిత్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్, హుజురాబాద్ నియోజక వర్గ మీడియా, సోషల్ మీడియా ఇంచార్జీ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ సెపరేటర్ పనులను పరిశీలించిన సిఎంసి కమీషనర్ శ్రీజన

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్19 (తెలంగాణవాణి విలేఖరి)**
మియాపూర్ క్రాస్ రోడ్స్ ఆల్విన్ క్రాస్ రోడ్స్ వద్ద జరుగుతున్న గ్రేడ్ సెపరేటర్ పనులను పరిశీలించిన కమీషనర్ శ్రీజన ఐఏఎస్ శాసన సభ్యులు అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ నారా యణ్ అమిత్ ఐఏఎస్. కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ మయాంక్ సింగ్ ఐఏఎస్. చీఫ్ సిటీ ప్లానర్. సిఎంసిఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. భూసేకరణ స్థితి, పనుల పురోగతి దృష్టి సారిం చాల్సిన ముఖ్య సమస్యలను సమీక్షించారు. అన్ని సంబంధిత శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండేలా చూడాలని, పెండింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని, పనులను సకాలంలో పూర్తి చేసేందుకు వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.



## విద్యాసంస్థల సమీపంలో మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక నిఘా



**జమ్మికుంట, జూన్ 19, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఏసీపీ మాధవి హెచ్చరించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని విద్యాసంస్థల చుట్టుపక్కల ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలను పరిశీలించారు. 18 ఏళ్లలోపు విద్యార్థులకు సిగరెట్లు, గుట్కా, పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఏసీపీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ఆమె సూచించారు. తనిఖీల సందర్భంగా విద్యాసంస్థల సమీపంలోని కొన్ని దుకాణాల్లో విక్రయానికి ఉంచిన సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాన్ని పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని ఏసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సీఐ కరుణాకర్, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి, జూన్ 19(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా రాహుల్ గాంధీ ఎదిగారని అన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకరికి జైలు శిక్ష.

### ఐదుగురికి రూ.55 వేల జరిమానా



**పెద్దపల్లి, జూన్ 19(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను శుక్రవారం గోదావరిఖనిలోని ప్రిన్సిపల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట్ సచిన్ రెడ్డి ఎదుట హాజరుపరిచారు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఆరుగురిపై కేసులు నమోదు చేయగా, కోర్టు విచారణ అనంతరం ఐదుగురు నిందితులకు కలిపి రూ.55,000 జరిమానా విధించింది. మరో వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం అతడిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదని, అతివేగంగా వాహనాలు నడపకూడదని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.ప్రజలు తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## నిక్షయ్ సివిర్ ఫేస్ 2ను సద్వినియోగం చేసుకోండి



**ధర్మారం :జూన్ 19( తెలంగాణ వాణి)**
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా మెడికల్ వైద్యాధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నంది మేడారం ధర్మారం మండల పరిధిలోని బొమ్మ రెడ్డిపల్లి, మేడారం, కటికనపల్లి గ్రామాలలో వరుసగా నిక్షయ్ సివిర్ ఫేస్ 2 కార్యక్రమంలో భాగంగా మూడవ విడత మొబైల్ క్యాంపులు నిర్వహిస్తూ ఎక్స్రే మిషన్ ద్వారా టీబీ వ్యాధి నిర్ధారణ కోసం ఎక్స్రేలు తీయనున్నట్లు నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20,22, 23 న మొబైల్ క్యాంపులు ఉంటాయని గ్రామాలలోని 14 సంవత్సరాల పైబడినవారు ఎక్స్రే తీయించుకోవాలని కోరారు. ఈ మూడు గ్రామాలను హైరిస్క్ గ్రామాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం జరిగిందని వైద్య అధికారులు తెలిపారు.

## దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి,ప్రజలపై భారం వేస్తున్న మోడీ ప్రభుత్వం

**సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**
**చిగురుమామిడి జూన్ 19 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, భారత దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ కారణమని,అప్పుల భారాన్ని,ధరల భారాన్ని మోడీ ప్రజలపై వేస్తున్నాడని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని, ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సిపిఐ మండల కౌన్సిల్ సేవ్స్ సమావేశం తమ్మిశెట్టి రవీందర్ అధ్యక్షతన జరిగింది. విలేకరుల సమావేశంలోాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై రోజు రోజుకు పెనుభారం మోపుతుందని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి దేశానికి 55 లక్షల కోట్లకు పైగా అప్పులు ఉంటే 12 సంవత్సరాలలో దానికి నాలుగింతలు పెరిగి దాదాపుగా 214 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన మోడీ ప్రభుత్వం ప్రజలపై అడ్డగోలుగా పన్నుల భారం వేస్తుందని,రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు ధరల పెరుగుదలను చూస్తూ ఉన్నారే తప్పా చేసిందేమీ లేదని,డబుల్ ఇంజన్ సర్కార్



వస్తాదని కళలు కంటున్న బీజేపీ 12 ఏళ్లలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు డబుల్ చేసిందని,ఇంకా పేరుగుతాయని సంకేతాలు ఇవ్వడం సిగ్గుచేటని,మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచిందని,75రూపాయలు ఉన్న కిలో నూనె నేడు 165 రూపాయలు పెరిగిందని,కంది,పెసర,శనిగ పప్పులు,నిత్యం వంటకు ఉపయోగపడే ప్రతీ వస్తువు ధర పెంచడంతో పేదల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. దేశ సంపదను అదానీ,అంబానీ లకు దోచిపెడుతుందని,పెట్టుబడి దారులకు కోట్ల రూపాయల బకాయిలు మాఫీ చేస్తూ అనేక రాయితీలు ఇస్తుందని,దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు,రాయితీలు ఇవ్వడంలేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారి చెందిన పూనుకోవద్దు అని, కూలీల పొట్టలు కొడుతుందని,60 శాతం కేంద్రం 40% రాష్ట్రాలు ఆ పథకానికి నిధులు ఇవ్వాలని చెప్పడం దారుణమని,రాష్ట్రాల వాటా ధనాన్ని పెంచి రాష్ట్రాలపై భారం వేస్తుందని,హక్కులను హరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు వెంటనే చెల్లించాలని వెంకటరెడ్డి కోరారు మండలంలో పార్టీ,ప్రజా సంఘాల నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం శ్రేణులు పనిచేయాలని,సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,బూడిద సదాశివ,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ, ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్,వార్డు సభ్యురాలు రాకం అంజవ్వ ,మహిళా సమాఖ్య నాయకురాలు కయ్యం సుజాత,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు,కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో అ జ్ఞాత వీరులకు సన్మానం

**ఆనందోత్సాహాల మధ్య ఉత్సాహంగా ముగిసిన ముదిత 4.0 వేడుక**
**పటాన్ చెరు, జూన్ 19, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
సురక్షితమైన, ఆహ్వానించదగిన, సుసంపన్నమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంలో అంకితభావంతో కీలక పాత్ర పోషించే ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్, సహాయక సేవల బృందాలను గౌరవిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన వార్షిక ఉద్యోగుల గుర్తింపు, అభినందన కార్యక్రమం ముదిత 4.0ను శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఇతరుల సంతోషం, విజయాలను చూసి ఆనందించడం అని అర్థం వచ్చే సంస్కృత పదం 'ముదిత' నుంచి ఉద్భవించిన ఈ కార్యక్రమం కృతజ్ఞత, సేవ, జట్టు కృషి, సామూహిక విజయం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. విశ్వవిద్యాలయ కమ్యూనిటీకి మద్దతుగా తెర వెనుక అవిశ్రాంతంగా పనిచేసే ఉద్యోగుల అమూల్యమైన సహకారాన్ని గుర్తించే ఒక ఆదరణీయమైన సంప్రదాయంగా ముదిత గత మూడేళ్లగా రూపుదిద్దుకుంది. ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య, వంటలు, నిర్వహణ, సాంకేతిక విభాగం, తోటపని, పరిసరాలను ఆహ్లాదంగా తీర్చిదిద్దేవారు,



హాస్టల్ సిబ్బంది, రవాణా, ప్రాజెక్టులు, ఐటీ, ధ్వని-దృశ్యం (ఆడియో-విజువల్) విభాగం, మానవ వనరులు, ఆర్థిక, పరిపాలనా విభాగాలతో పాటు ఇతర సహాయక విభాగాల సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠత, నూతన ఆవిష్కరణలు, జట్టు కృషి, అంకితభావం, సుదీర్ఘ సేవానుభవాలను వేడుకగా జరుపుకున్నారు. తమ బాధ్యతలను శ్రద్ధగా నిర్వర్తించే వ్యక్తులు, బృందాలను గుర్తించే ఈ కార్యక్రమంలో, బాగా పనిచేసిన వారిని గుర్తించి అవార్డులతో సత్కరించడంతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది, సందర్శకులకు సేవ చేయడంలో తమ బృందాలు అచంచలమైన నిబద్ధత ద్వారా ప్రతిరోజూ ఒక అద్భుతాన్ని సృష్టిస్తాయన్నారు. యాజమాన్య స్ఫూర్తి, అభిరుచి, కరుణతో వారు అందరికీ నమ్మకమైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఒక గొప్ప సంస్థ యొక్క విజయం కేవలం విద్యా నైపుణ్యం పైనే కాకుండా, దాని లక్ష్యానికి మద్దతుగా నిస్వార్థంగా పనిచేసే వారి అంకితభావంపై కూడా ఆధారపడి ఉంటుందని విశ్వవిద్యాలయ నాయకత్వం అభిప్రాయపడింది. వర్సిటీ మంచి పనితీరు, అభివృద్ధికి కీలకమైన, పైకి పెద్దగా కనిపించని వ్యక్తుల కృషికి ముదిత ఒక నివాళ అని వారు ఉద్ఘాటించారు. ముదిత 4.0 అభినందన, సమ్మిళితత్వం, గౌరవం, విశిష్ట సేవా సంస్కృతిని పెంపొందించడానికి గీతం నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఒక విశ్వవిద్యాలయం యొక్క నిజమైన బలం, ఆ ప్రాంగణాన్ని అభ్యసన, ఐక్యత, అభివృద్ధి, శ్రద్ధకు నెలవైన ప్రదేశంగా తీర్చిదిద్దడానికి దోహదపడే ప్రతి ఒక్కరి సమష్టి కృషిలోనే ఇమిడి ఉందనే శక్తివంతమైన సందేశంతో ఈ వేడుక ముగిసింది.

## నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను అడ్డుకున్న హైడ్రా అధికారులు

**సర్ది చెప్పిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**
**పటాన్ చెరు, జూన్ 19, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
లిపటాన్ చెరు పట్టణంలో ప్రైవేట్ స్థలంలో పట్టణ ప్రజల కోసం నిర్మిస్తున్న అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని శుక్రవారం హైడ్రా అధికారులు అడ్డుకున్నారు. నిన్న ఈ స్థలంలో ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి విస్తరణ పనులను కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఈ సందర్భంగా పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి, హైడ్రా అధికారులతో చర్చించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ స్థలం పూర్తిగా పటాన్ చెరు డివిజన్ కు సంబంధించిందని, ఆలయం నిర్మాణం పటాన్ చెరు ప్రజలు తమ ఆధ్యాత్మిక మేలు కొరకు నిర్మించడం జరుగుతుందని, అందులో ఎటువంటి ప్రైవేట్




వ్యక్తులకు గానీ, ఎవరు సొంత నిర్మాణాలు గానీ జరగడం లేదని మెట్టు కుమార్ యాదవ్ హైడ్రా అధికారులకు వివరించారు. ప్రజలు తమ ఆధ్యాత్మిక చింతన కొరకు నిర్మిస్తున్న అమ్మవారి ఆలయాన్ని అడ్డుకోవడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో



మాదిరి పృథ్వీరాజ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాము, తదితరులు పాల్గొన్నారు

## గుమ్మడిదలలో మూడు కోట్ల 13 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్ చెరు, జూన్ 19, లి(తెలంగాణ వాణి రిపోర్టర్)**
గుమ్మడిదల మున్సిపల్ పరిధి లోని వివిధ వార్డులలో మూడు కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఉదయం మున్సిపల్ పాలకవర్గం తో కలిసి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి దశల వారీగా నిధులు మంజూరు చేస్తూ, అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు జవాబుదారిగా పని చేసినప్పుడే వారి మన్ననలు పొందుతామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు, స్థానిక పరిశ్రమల ద్వారా సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అనంతరం గుమ్మదలలో నిర్మించిన ముదిరాజ్ సంఘం



నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవో 272ను సవరించి..ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి



**ధర్మారం :జూన్ 19( తెలంగాణ వాణి )**
స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ"లు 10 లక్షల వడ్డీ లేని రుణాలు అందజేయాలని స్వర్ణకార సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. వృత్తిని నమ్ముకున్న కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆదుకోవాలని కోరుతూ.. శుక్రవారం ధర్మారం మండల తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ కు స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూటపెల్లి ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర గణనీయమని, తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయి అని ఆశపడ్డామని, కానీ నేడు మా పరిస్థితి నానాటికి నానాటికి దిగజారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెలరీ షాపులు నెలకొల్పుతూ మోసపూరిత ప్రకటనలు చేస్తూ స్థానిక స్వర్ణకారులనుదెబ్బతీస్తున్నాయన్నారు. సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జీవో 272 సవరించి పటిష్టంగా అమలు పరుస్తూ స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీ నుంచి కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గీత, నేత వృత్తిదారుల మాదిరిగా స్వర్ణకారులకు 50 ఏళ్ల వయస్సు వారికీ పింఛన్ మంజూరు చేయాలని స్వర్ణకారుల సంక్షేమ సంఘం తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మూటపెల్లి సత్యనారాయణ, అధ్యక్షుడు మూటపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీధర్, కోశాధికారి కట్ట శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు సింహరాజు తిరుపతి, ఉపాధ్యక్షులు పాంచాల శ్రీనివాస్, సింహరాజు మహేందర్, సహాయ కార్యదర్శులు కట్ట శ్రీనివాస్, కంచి శివకుమార్ తోపాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చింతపల్లి జూన్ 19( తెలంగాణ వాణి ప్రతినిధి)**
చింతపల్లి మండలం పంచాయతీ కార్యదర్శి మల్లేపల్లి రాజు కజిన్ బ్రదర్ శ్రీకాంత్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శ్రీకాంత్ కుటుంబం పరిస్థితిని చూసి మానవ దృక్పథంతో చింతపల్లి మండల కార్యదర్శులు ఆర్థిక సహాయం అందజేశారు శ్రీకాంత్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చింతపల్లి మండలం పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షులు జిల్లా పంచాయతీ కార్యదర్శుల గౌరవాధ్యక్షులు మురళీమోహన్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కుటుంబానికి 22000/- వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు కష్ట కాలంలో బాధ్యత కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు అదేవిధంగా బ్లడ్ ఒశీఅశీతీ లైఫ్ సవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కుటుంబానికి 35 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకి అందజేశారు ఫౌండేషన్ మెంబర్స్ సునీల్ సుకింధర్ మనోహర్ వీరితోపాటు చింతపల్లి మండలం గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు మురళీమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు తోటి ఉద్యోగి కుటుంబానికి అందరూ కలిసికట్టుగా చేయూతనివ్వడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అనాజిపురం గ్రామ సర్పంచ్ అనిత మొగిలయ్య మనోహర్ నరసింహ శ్రీకాంత్ రమేష్ సైదుల్ తదితర గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో ట్రాక్టర్ బోల్తా

**ఇద్దరికి గాయాలు, డ్రైవర్ రాజ్‌కుమార్ పరిస్థితి విషమం**



**టేకులపల్లి, జూన్ 19 (తెలంగాణ వాణి)**
టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామం నుంచి గంగారం వైపు వెళ్తున్న ట్రాక్టర్ దంతెలతండా దాటిన అనంతరం మామిడి తోట సమీపంలోని మలుపు వద్ద అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కొత్తగూడెంకు తరలించి చికిత్స కోసం చేర్పించారు. గాయపడిన వారిలో ట్రాక్టర్ డ్రైవర్ రాజ్‌కుమార్ (31) పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఆయన స్పృహలో లేకపోవడంతో వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. మరో బాధితుడు ఊకే నాగేశ్వరరావు (33), తండ్రి బుచ్చయ్యకు తలకు, కన్ను భాగంలో, మోకాళ్ల వద్ద గాయాలయ్యాయి. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించడంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రాధా, పైలట్ వెంకట రామారావు కీలకంగా వ్యవహరించారు. అధికారులు ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నారు.

# మండలంలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్





**నాగిరెడ్డిపేట మండలం జూన్ 19:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో శుక్రవారం రోజున విస్తృతంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పర్యటించారు . గ్రామంలో ని నర్సరీ పరిశీలించి మొక్కలకు ఎప్పటికప్పుడు నీటిని అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లు అర్హుల జాబితాను గృహాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# శాతవాహనలో "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ" పుస్తకావిష్కరణ




**కరీంనగర్ టౌన్:జూన్ 19 (తెలంగాణ వాణి)**
శాతవా హన విశ్వవిద్యాలయం వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ"పుస్తకా న్ని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ పరిపాలన భవనంలో ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ పాల్గొనగా పుస్తక ప్రధాన రచయిత వాణిజ్యశాఖాధి పతి, ఓఎస్డీ టు వి సి డా.డి. హరికాంత్, సహ రచయిత వాణిజ్య శాఖ పరిశోధక విద్యార్థి, గోదావరిఖని పీజీ కళాశాల అధ్యాపకుడు అనిల్ బోనాల రచించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, పరిశోధన పద్ధతులపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకం రూపొందించడం అభినందనీయమని అన్నా రు. పరిశోధన రంగంలో నాణ్యత పెంపొందించడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొ న్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడు తూ, వాణిజ్యశాఖ ఆధ్వర్యం లో అకాడమిక్ ప్రచురణలు రావడం విశ్వ విద్యాలయానికి గర్వకారణమని అన్నారు. రచయితలు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనాత్మక గ్రంథాలు వెలువరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా.కె. తిరుపతి, డా.బి. నరేష్, డా.బి. పరశు రాములు, డా. మనోజ్ కుమార్, కిషన్ తదితరులు పాల్గొని రచయితలను అభినందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ టౌన్:జూన్ 19 (తెలంగాణ వాణి)**



లబ్ధిదా రులకు అవగాహన కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయా లని కలెక్టర్ చిత్రా మిశ్రా గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో 25వ డివిజన్ పరిధి సుభాష్ నగర్ ఏరియా బుట్టి రాజారాం కాలనీలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ డిఆర్ఓ స్వామి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇల్లు మంజూరై పనులు ప్రారంభిం చని లబ్ధిదారులకు అవగా హన కల్పించి ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలన్నా రు. జిల్లాలో బిల్లులు జమ కాని లబ్ధిదారుల వివరాలతో నివేదిక అందించాలని అధికా రులను ఆదేశించారు. ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పర్య టిస్తూ ఇళ్ల నిర్మాణం పరిశీలిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వామి, గృహ నిర్మాణ శాఖ అధికారులు డీఈ వెంకట రమణ, ఏఈలు ఊర్మిళ, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం**

**కరీంనగర్:జూన్ 19 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ లోని ఇందిరా చౌక్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రె స్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడు తూ దేశ సమగ్రత కోసం, ప్రజల సాదకబాధకాలు తెలుసుకునేందుకు కన్యా కుమారి నుండి




కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి, భారతదేశ ప్రజల కష్టసుఖా లను తెలుసుకున్నారని అన్నారు. బి.సి.లకు కుల గణన చేయాలని, జిత్నీ ఆబాదీ ఉత్నా హక్'అనే నినాదంతో దేశవ్యాప్తంగా పోరాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకున్న మహానాయ కుడు మన రాహుల్ గాంధీ అని, రాబోయే రోజుల్లో దేశ ప్రజలు ఆయనను గౌరవప్రద మైన ప్రధానమంత్రిగా చూడా లని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్ టి ఓ నెంబర్ పడాల రాహుల్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు కర్ర రాజశేఖర్ రజిత రెడ్డి మహా లక్ష్మి జ్యోతి రెడ్డి స్వప్న మాదా శీను దుండిగళ్ళ మధు పులి ఆంజనేయులు, తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సాదా బైనమా దరఖాస్తుల పరిశీలన పగడ్బందీగా చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**

**చెన్నూరు,జూన్ 19 (తెలంగాణ వాణి):**
జిల్లాలో సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను అనుసరించి పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూర్ మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను



త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సర్వీసులను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా ప్రత్యక్ష సమగ్ర సవరణ కార్యక్రమం – హెల్ప్ డెస్క్ ని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, జూన్ 19 (తెలంగాణ వాణి)**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందో త్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ,రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య పరి రక్షణ, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు ,రైతుల సంక్షేమం, పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలను పార్లమెంట్ నుండి ప్రజాక్షేత్రం వరకు బలంగా వినిపిస్తూ, భారతదేశ భవిష్యత్తు కోసం అంకిత భావంతో పనిచేస్తున్న రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాం



క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపా ధ్యక్షులు ఖాదర్ బాబు, కోరం సురేందర్, ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పూనెం చంద్రకళ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ భూక్యా వెంకటేష్, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్ల పంపిణీ

**పాల్వంచ, జూన్ 19 (తెలంగాణ వాణి)**
మండలంలోని జగన్నాథపురం ప్రభుత్వ జెడ్పి పాఠశాలలో చదువుతున్న బాలికలకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరి విద్యార్థి నులకు సానిటరీ ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత సంవత్సరాల్లో నిర్వహించిన పరిశీలనల్లో ఆడపిల్లలు పాఠశాల మానివేయడానికి (స్కూల్ డ్రాప్‌అవుట్) కారణమయ్యే అంశాలలో రుతుక్రమ పరిశుభ్రత మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా ఒకటిగా గుర్తించామని తెలిపారు. విద్యార్థినుల విద్యతో పాటు వారి ఆరోగ్యం, భద్రత పట్ల కూడా కొల్లి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లల హాజరు శాతాన్ని పెంచడం, వారికి రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, విద్యను మధ్యలో నిలిపివేయకుండా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు



తెలిపారు. అలాగే విద్యార్థినులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, మంచి విద్యను అభ్యసించి, ఉత్తమ ఫలితాలు సాధించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కొల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్, విద్యార్థినులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి

- **సాదాబైనామా, గిఫ్ట్, వారసత్వ భూములకు హక్కులు కల్పించాలి**
- **తహసీల్దార్ కు భూక్య వెంకటేష్ వినతి**

**టేకులపల్లి, జూన్ 19 (తెలంగాణ వాణి)**
టేకులపల్లి మండలంలోని అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయో జనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ తహసీల్దార్‌ను కోరారు. శుక్రవారం టేకులపల్లి మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక మంది రైతులు సాదాబైనామా, గిఫ్ట్, వారసత్వ బదలాయింపు, ఇతర కొనుగోళ్ల ద్వారా వ్యవసాయ భూములను పొందినప్పటికీ ఇప్పటికీ వారి పేర్లపై పూర్తి స్థాయి హక్కులు నమోదు కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. అటువంటి భూములను రైతుల పేరిట నామాంతరం చేసి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను భూ భారతి పోర్టల్‌లో నమోదు చేసి వాటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పట్టాలు లేని రైతుల జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించి అభ్యంత రాలను స్వీకరించిన అనంతరం అర్హులైన వారికి వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూములకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల అనేక మంది రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, రైతు భరోసా, పంట రుణాలు, పంట బీమా వంటి పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టేకులపల్లి మండలంలోని అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికా రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ఈశ్వర్ నాయక్, మండల అధ్యక్షుడు మూడు పవన్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ ఇంటెన్సీ రివిజన్‌ను వంద శాతం పూర్తి చేయాలి

**మంచిర్యాల, జూన్ 19 (తెలంగాణ వాణి):**
జిల్లాలో నిర్వహించు స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ను వంద శాతం పూర్తి చేయాలని జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, నస్పూర్ మండల తహశీల్దార్ సంఘర్ష సంతోష్ కుమార్, మంచిర్యాల నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్, నాయబ్ తహశీల్దార్ గడియారం శ్రీహరి లు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలంలో మండల తహశీల్దార్ సంఘర్ష సంతోష్ కుమార్ అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్, నాయబ్ తహశీల్దార్ గడియారం శ్రీహరి మండల పరిధిలోని బిఎల్ఓ, బిఎల్ఏ, సూపర్వైజర్లకు స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ను ఏ విధంగా చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, నస్పూర్ మండల తహశీల్దార్ సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ, జూన్ 25 నుండి జూలై 24 వరకు ప్రతి ఒక్క బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి, స్పెషల్ ఇంటెన్సీ రివి జన్ ను వంద శాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం బిఎల్ఓ లకు ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణకు సంబందించిన కిట్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహశీల్దార్ హరిత, ఆర్ఐ లు ప్రశాంత్, చందర్, ఎన్నికల సీనియర్ సహాయకులు సంజీవ్, మండల పరిధిలోని బిఎల్వో లు, బిఎల్ఏ లు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు



**రామకృష్ణాపూర్, జూన్ 19 (తెలంగాణ వాణి):**
పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ నిజాయితీ గల, ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా ఎదిగారని అన్నారు. దేశంలో ప్రేమ, సామ రస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలు సుకోవడం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అస మానతలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజలతో కలిసి నడిచి వారి సమస్యలను తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగు తోందని విమర్శిస్తూ, ధరల నియంత్రణతో ప్రజలకు ఉపశ మనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యువ తకు ఉపాధి, రైతులకు గిట్టుబాటు ధరలు, ప్రజల జీవన ప్రమా ణాల మెరుగుదల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణాధ్యక్షుడు పల్లె రాజు, కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, మంద సృజన, ప్రధాన కార్యదర్శి గోపు రాజం, మేకల సురేందర్, మహిళా నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ రహదారి సమస్య తీరేను



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 19:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని బుధవారం రోజున పంచాయతీ అధికారికి రహదారి సమస్యపై ఎస్సీ కాలనీ వాసులు ఫిర్యాదు దరఖాస్తు అందించారు. అట్టి విషయంపై శుక్రవారం రోజున గోపాల్పేట సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ చొరవతో వెంచర్ యజమానితో అలాగే కాలనీ వాసులతో సామరస్యంగా చర్చలు జరిపి రహదారి సమస్యకు తగిన సూచనలు సలహాలు తెలిపి సమస్యను తీర్చారు . అలాగే రహదారి హద్దులను చూపి , గుర్తుగా రాళ్లను పాతించారు . ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ గులాబ్ పంచాయతీ కార్యదర్శి మాకు సలీం , వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**భద్రాద్రి బ్యూరో, జూన్ 19 ( తెలంగాణ వాణి)**



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విజ్ఞప్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వ్యక్తం చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్), గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్,రైల్వే డివిజన్ ఏర్పాట్ల ఆవశ్యకత గురించి ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ జీరో అవర్ లో ప్రస్తావించడం జరిగింది.అదేవిధంగా వీటి ఏర్పాటుకు సంబంధించి సమగ్రమైన సమాచారంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, పౌర విమానయాన, రైల్వే శాఖల మంత్రులకు ఎంపీ రవిచంద్ర వినతిపత్రాలు అందజేశారు.ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ఆ యా మంత్రిత్వ శాఖలు సానుకూలత వ్యక్తంచేస్తూ శుక్రవారం ఎంపీ వద్దిరాజుకు ప్రత్యుత్తరంఇచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక,ఇంధన, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఎంపీ రవిచంద్ర సూచనలు,సలహాలను గుర్తించడం జరిగిందని ఆ యా మంత్రిత్వ శాఖలు లేఖలో పేర్కొన్నాయి.దేశ ఇంధన అవసరాలకు సరిపడే బొగ్గును సింగరేణి సంస్థనే సమకూర్చుతున్నదని పేర్కొన్నారు.దీనికి కొత్తగూడెం ప్రధాన కేంద్రం అని,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి భద్రాచలం క్షేత్రంలోనే కొలువైన్నారని, దక్షిణ గంగా పిలుచుకునే గోదావరి ఈ జిల్లా గుండా ప్రవహిస్తున్నదని ఎంపీ రవిచంద్ర తన వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా 1932లో కొత్తగూడెంలో (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ ప్రారంభించబడిందని,దీని శతాబ్ది ఉత్సవాల సందర్భంగా డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తూ ఈ మార్గాన్ని భద్రాచలం మీదుగా బస్తర్ (ఛత్తీస్ ఘడ్),మల్కాన్ గిరి (ఒరిస్సా)వరకు పొడగిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో పాటు 4 రాష్ట్రాలకు ఈ జిల్లా ప్రధాన కూడలిగా మారి గొప్పగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రైల్వే డివిజన్, ఎయిమ్స్, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని మంజూరు చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు రాజ్యసభ జీరో అవర్ లో ప్రస్తావించి,వినతిపత్రాలలో పేర్కొన్న అంశాలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తపరుస్తూ ఆయనకు లిఖితపూర్వకంగా బదులిచ్చింది.ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్,ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు లేఖ రాశారు.

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పోరాడుతున్న గొప్ప నేత అని కొనియాడిన ఎంపీ రఘురాం రెడ్డి

#### పార్టీ శ్రేణుల నడుమ కేక్ కటింగ్



**ఖమ్మం, జూన్ 19 (తెలంగాణ వాణి)**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని, భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ప్రతిభా రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల బీజేపీ పాలనలో ఏం చేశారో చెప్పండి : జగ్గారెడ్డి

కేంద్ర రంగ సంస్థలైన బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను సంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని జగ్గారెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని 350 మంది చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో 200 కిలోల భారీ కేక్ను ఆయన సతీమణి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల, ఇతర చిన్నారులతో కలిసి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో జిల్లాకు కేంద్ర రంగ సంస్థలను తీసుకొస్తే, ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఉన్న కేంద్ర రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తోందని విమర్శించారు. బీజేపీ నాయకులు నెహ్రూ పాలనను అధిగమించామని సంబరాలు చేసుకుంటున్నారని, అయితే రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశానికి చేసిన సేవల గురించి తాను చెప్పడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. అదే విధంగా, 12 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో దేశానికి ఏమి చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

# నిజాయితీతో కూడిన ఆలోచనలకు మద్దతు

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- 'ఒకే సిటీ, ఒకే విజన్, అపార అవకాశాలు' అనే నినాదంతో హైదరాబాద్ ఎకనామిక్ ఫోరమ్
- ఐదు వందల మందికి పైగా హాజరు

**హైదరాబాద్, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిజాయితీతో కూడిన ఆలోచనలకు మద్దతు అందించనున్నామని ముఖ్య అతిథి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు తెలిపారు. ప్రపంచంలోని అగ్రగామి ఆర్థిక, ఆవిష్కరణల హబ్లలో ఒకటిగా నగరాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఖాజాగూడలోని ఎస్ఏఎస్ ఐటవర్లో మొట్టమొదటి 'హైదరాబాద్ ఎకనామిక్ ఫోరమ్ 2026' నిర్వహించారు. 'ఒకే సిటీ, ఒకే విజన్, అపార అవకాశాలు' అనే నినాదంతో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సరికొత్త ఆలోచనలతో తెలంగాణకు రండి. ప్రతి ఆలోచన విజయవంతమవుతుందని గ్యారెంటీ ఇవ్వలేకపోవచ్చు, కానీ నిజాయితీతో కూడిన ప్రతి ఆలోచనకు ఇక్కడ మద్దతు, అవకాశం, ఎదిగేందుకు కావాల్సిన నమ్మకం లభిస్తాయని హామీ ఇవ్వగలం' అని చెప్పారు. 20వ శతాబ్దం వనరులు, పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పోటీ పడేవని, కానీ 21వ శతాబ్దం సరికొత్త ఆలోచనలు, ప్రతిభ, ఆవిష్కరణలను ఆకర్షించగల దేశాలదేనని అన్నారు. గత దశాబ్ద కాలంలో గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో భారతదేశం 81వ స్థానం నుంచి 39వ స్థానానికి చేరడం, అద్భుతమైన వృద్ధిని సాధించడం ఈ ప్రపంచ మార్పును ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న ఆవిష్కరణల సామర్థ్యాన్ని ఇది చెప్తుందన్నారు. ఈ పరివర్తనను ముందుండి నడిపించేందుకు తెలంగాణ దృఢ నిశ్చయంతో ఉందని చెప్పారు. ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్గా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ 'స్టేట్స్ స్టార్టప్ ర్యాంకింగ్స్'లో తెలంగాణ అత్యంత డైనమిక్ ఇన్నోవేషన్ హబ్లలో ఒకటిగా అవతరించిందన్నారు. 'టాప్ పెర్ఫార్మర్'గా గుర్తింపు పొందిందని తెలిపారు. ఐకామ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, స్టార్టప్ల కోసం రూ.1,000 కోట్ల ఫండ్ ఆఫ్ ఫండ్స్, ప్రతిపాదిత ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, 100 అడ్వాన్స్డ్ ఐటీఐల వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా ఆవిష్కరణలను




ప్రోత్సహించడమే కాకుండా, వాటికి అవసరమైన వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. మా నిబద్ధత కేవలం స్టార్టప్లు, పరిశ్రమలకే పరిమితం కాలేదన్నారు. ఏఐ-ఎనేబుల్డ్ తరగతి గదులు, ఏఐ లిటరసీ మిషన్ ద్వారా భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలతో దాదాపు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఇరవై లక్షల మంది విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. విద్య, పాలన, ఆవిష్కరణలు అంతర్భాగంగా ఉండేలా రాష్ట్రాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఏఎస్ ఇన్ఫ్రా చైర్మన్ డాక్టర్ జీవీ రావు మాట్లాడుతూ సాంకేతికత, లైఫ్ సైన్సెస్, రిటైల్, రియల్ ఎస్టేట్, క్రీడలు, వినోదం వంటి పలు రంగాలలో ఏకకాలంలో రాణించగల సామర్థ్యం హైదరాబాద్కు ఉండటమే అసలైన బలమన్నారు. నగర భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న అందరిని ఒక తాటిపైకి తీసుకురావడానికి, భవిష్యత్తులో అర్థవంతమైన చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ ఫోరమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సుకు ఐదు వందల మందికి పైగా వ్యాపార ప్రముఖులు, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక కేంద్రాలలో ఒకటిగా హైదరాబాద్ ఉంది. సాంకేతికత, వ్యాపార సంస్థలు, ఆవిష్కరణలు, పెట్టుబడులు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలకు అంతర్జాతీయ గమ్యస్థానంగా అవతరించింది. ఈ ఫోరమ్ స్థిరమైన, సమగ్ర వృద్ధిని సాధించే లక్ష్యంతో పరస్పర సహకారం, వ్యూహాత్మక చర్చలు, ఆచరణాత్మక ఆలోచనలను పంచుకోవడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలిచింది.

'హైదరాబాద్: భారతదేశ ఆవిష్కరణల రాజధానిగా ఎదుగుదల' అనే అంశంపై చర్చించారు. ఎకనామిక్ రీసెర్చ్, గ్లోబల్ అడ్వైజరీ, పాలసీ ఇంటెలిజెన్స్ అంశాల ఆధారంగా ఈ ఫోరమ్ నిర్వహించారు. దీర్ఘకాలిక ఆర్థిక పరివర్తనకు అవసరమైన శక్తులుగా డేటా ఆధారిత అంతర్దృష్టులు, అంతర్జాతీయ నైపుణ్యం, స్పష్టమైన విధాన రూపకల్పన ఎంతైనా అవసరమని ఈ సదస్సు పేర్కొంది. రోజంతా జరిగిన వివిధ సెషన్లలో ఆర్థిక వృద్ధి ఇ మార్కెట్ దృక్పథం, భవిష్యత్ అవసరాలకు తగ్గ మౌలిక సదుపాయాలు, డిజిటల్, ఏఐ పరివర్తన, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడులు, మూలధనం వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, వ్యూహాత్మక పెట్టుబడులు, సహకార పర్యావరణ వ్యవస్థలు హైదరాబాద్ అభివృద్ధిని ఏ విధంగా వేగవంతం చేయగలవు అనే విషయాలను ప్రతినిధులు అన్వేషించారు. వీటితో పాటు లైఫ్ సైన్సెస్, రిటైల్, రియల్ ఎస్టేట్, వెల్త్ మేనేజ్మెంట్, విద్య, హాస్పిటాలిటీ, వినోదం, మహిళా నాయకత్వం, క్రీడా మౌలిక సదుపాయాల వంటి విభిన్న రంగాలపై కూడా ప్రత్యేక సెషన్లు జరిగాయి. ఇది నగరం బహుముఖ వృద్ధి పథాన్ని ప్రతిబింబించింది. నాలెడ్జ్ పార్టనర్ 'బోవర్ స్కూల్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్షిప్' సహకారంతో 'ఎస్ఏఎస్ ఇన్ఫ్రా' ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. హైదరాబాద్ నగరం భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తి స్థాయి గ్లోబల్ రియల్ ఎస్టేట్ మార్కెట్గా అవతరించగలదా అనే అంశంపై జరిగిన చర్చలో నగరం విస్తృత ఆశయాలను వివరించారు. ఈ సదస్సులో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి, లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సతీష్ దువా, లైఫ్ సైన్సెస్ ఇ ఫార్మా సీఈఓ సర్వేష్ సింగ్, నెక్స్ట్వేవ్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ రాహుల్ అత్తులూరి, లామ్కాన్ ఫైనాన్స్ ఇ మేనేజ్మెంట్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ లాంబా, 360డీ స్పోర్ట్స్ ఫౌండింగ్ పార్టనర్ కార్తీక్ యనమంద్ర, ఏషియన్ సినిమాస్ వ్యవస్థాపకుడు సునీల్ నారంగ్, ఆక్సిమోరాన్స్ ఇ హాఫ్-ఎ-బావా హాస్పిటాలిటీ కన్సల్టెంట్స్ వ్యవస్థాపకుడు రెహాన్ గుహా, మృణాళిని రావు లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ వ్యవస్థాపకురాలు ఇ క్రియేటివ్ డైరెక్టర్ మృణాళిని రావు తదితరులు పాల్గొన్నారు. 'బీట్రూట్ న్యూస్' వ్యవస్థాపకురాలు ఫే డిసౌజా కొన్ని సెషన్లకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# డాక్టర్ 'గుళ్ళపల్లి'కి ప్రతిష్టాత్మక అవార్డు

**హైదరాబాద్, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆరోగ్య రంగంలో అసమాన సేవలకు గుర్తింపుగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక 'సంతోక్బా హ్యూమానిటేరియన్ అవార్డు 2026' ప్రదానం చేశారు. శ్రీ రామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని గుజరాత్లో జరిగిన ఒక వేడుకలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్; గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ; కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ 'వ్యక్తిగతంగా నేను నమ్మిన కరుణ, సేవ, ప్రజల జీవితాలను మెరుగుపరచాలనే నిబద్ధతకు ప్రతీకగా నిలిచే ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాను. నాణ్యమైన కంటి సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన ఎందరో వ్యక్తులు, సంస్థల తరపున నేను దీనిని స్వీకరిస్తున్నాను. గోవింద్ ధోలాకియా, ఎస్ఆర్కే నుంచి మా బృందం ఎంతో నేర్చుకుంటుందని' తెలిపారు. ఈ సందర్భంగా




ధోలాకియా మాట్లాడుతూ ఈ ఏడాది అవార్డు గ్రహీతలు లక్షలాది మంది జీవితాలను ఎలా ప్రభావితం చేయవచ్చో నిరూపించారన్నారు. వారి దార్శనికత, అంకితభావం, సేవలు సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపాయన్నారు. విజయం అనేది మన వ్యక్తిగత విజయాలలో లేదన్నారు. మన చుట్టూ ఉన్న వారిని మనం ఎలా ఉన్నతంగా తీర్చిదిద్దామనే దానిలోనే ఉందన్న విషయాన్ని ఇది మనకు గుర్తు చేస్తుందన్నారు. శ్రీరామకృష్ణ ఎక్స్పోర్ట్స్ సామాజిక సేవా విభాగానికి చెందిన 'శ్రీరామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్' వ్యవస్థాపక చైర్మన్ గోవింద్ ధోలాకియా 2006లో ఈ 'సంతోక్బా హ్యూమానిటేరియన్ అవార్డుల'ను ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా గోవింద్ ధోలాకియా మాతృమూర్తి సంతోక్బా నిస్వార్థ సేవలను చాటి చెప్పేలా సమాజం కోసం నిస్వార్థంగా సేవ చేస్తూ, మార్పునకు కారణమైన నాయకులను ఈ అవార్డుతో సత్కరిస్తున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో కూడిన ఒక స్వతంత్ర జ్యూరీ ఈ అవార్డు గ్రహీతలను ఎంపిక చేస్తుంది. 2026 అవార్డుల జ్యూరీలో బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) డైరెక్టర్ గోవిందన్ రంగరాజన్; ఇస్రో మాజీ చైర్మన్ ఏఎస్ కిరణ్ కుమార్; భారత నౌకాదళ మాజీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్; సిరిల్ అమర్చంద్ మంగళదాస్, పార్ట్నర్ రిషభ్ ష్రాఫ్; ఎస్ఆర్కే ఎంట్రప్రెన్యూర్ ఇ బ్రాండ్ శ్రేయాన్స్ ధోలాకియా సభ్యులుగా ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మెగా ఇంటీరియర్ డిజైన్ షో ప్రారంభం

**హైదరాబాద్, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
: ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్, నిర్మాణ రంగాలలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ద్వైవార్షిక ప్రదర్శన 'ఐఐఐడీ షోకేస్ ఇన్సైడర్ ఎక్స్ 2026'ను నగరంలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కేవలం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటి మాత్రమే కాదని, అవకాశాలు, జీవనశైలి, ఆవిష్కరణలు కలిసే ఒక గ్లోబల్ గమ్యస్థానంగా ఎదుగుతుందన్నారు. ఐఐఐడీ షోకేస్ అనేది సరికొత్త ఇంటీరియర్ ఉత్పత్తులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, గ్లోబల్ డిజైన్ ట్రెండ్లను ఒకే చోటకు తెచ్చే ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. ఇది కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదని, నిర్మాణ రంగ సౌందర్యాన్ని, పని తీరును, స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఒక ఉత్ప్రేరకం లాంటిదన్నారు. ఆర్కిటెక్ట్లు, ఇంటీరియర్ డిజైనర్లు, డెవలపర్లు, బిల్డర్లు, ఇళ్ల యజమానులకు కూడా ఒక అవగాహనను అందిస్తుందన్నారు. ఈ పరిశ్రమ ఎటు వైపు వెళ్లుంది? ప్రపంచంలోని ప్రముఖ నగరాల సరసన హైదరాబాద్ తనను తాను ఎలా నిలుపుకుంటోంది అని తెలుసుకోవాలనుకునే వారెవ్వరూ ఈ ఈవెంట్ను మిస్ కావద్దన్నారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఒక ఆర్కిటెక్ట్గా, ఒక ఎమ్మెల్యేగా నిర్మాణ రంగ



భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న తోటి నిపుణుల మధ్య ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రదర్శన సరికొత్త ఉత్పత్తులు, సాంకేతికతలు, డిజైన్ ఆవిష్కరణలను ఒకే చోటకు చేర్చి, ఈ పరిశ్రమ ఎటువైపు పయనిస్తోందో తెలియజేసే ఒక సమగ్రమైన విజన్ను అందిస్తుందన్నారు. ఈ షోకేస్ నాణ్యత స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబిస్తూ మన డిజైన్, నిర్మాణ రంగ వ్యవస్థకు ఉన్న అపారమైన సామర్థ్యాన్ని చాటి చెప్తుందన్నారు. మన నిపుణులు, వ్యాపారులు అంతర్జాతీయ పురోగతితో, సరికొత్త పోకడలతో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూస్తూ, ఈ పరిశ్రమకు అన్ని విధాలా మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆవిష్కరణలకు, అద్భుతమైన డిజైన్కు, పట్టణాభివృద్ధికి ఒక బెంచ్మార్క్గా నిలపగలమని చెప్పారు. ఈ సందర్భంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ ప్రెసిడెంట్ ఆర్కిటెక్ట్ జిగ్నేష్ మోడీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పదకొండు వేల మందికి పైగా ఆర్కిటెక్ట్లు, ఇంటీరియర్ డిజైనర్లు, పరిశ్రమ నిపుణులను ఒకే చోటకు చేర్చే దేశంలో అగ్రగామి డిజైన్ సంస్థలలో ఐఐఐడీ ఒకటన్నారు. అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పుతూ ఐఐఐడీ అతిపెద్ద, అత్యంత డైనమిక్ చాప్టర్లలో ఒకటిగా హైదరాబాద్ ఉందన్నారు. ఈ ప్రదర్శన కేవలం ఉత్పత్తులు, ఆవిష్కరణలను చూపించేది మాత్రమే కాదని, ఇది ప్రజల్లో అవగాహనను పెంచే, సృజనాత్మకతను ప్రేరేపించే, డిజైన్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న సరికొత్త అంతర్జాతీయ పోకడలను పౌరులకు పరిచయం చేసే ఒక గొప్ప వేదిక అన్నారు. రాబోయే మూడు రోజులు ఈ ఎక్స్పోను సందర్శించి, డిజైన్ రంగ భవిష్యత్తును స్వయంగా అనుభవించాల్సిందిగా కోరారు. డిజైనర్లుగా మన బాధ్యత అందమైన ఇంటీరియర్స్, సౌకర్యవంతమైన ప్రదేశాలను సృష్టించడానికే పరిమితం కాలేదన్నారు. మనం అనుభూతులను డిజైన్ చేస్తామని చెప్పారు. మానవ ప్రవర్తనను ప్రభావితం చేస్తూ, వారి శ్రేయస్సును పెంపొందిస్తూ ప్రజలు నివసించే, పని చేసే, అభివృద్ధి చెందే వాతావరణాన్ని మనం తీర్చిదిద్దుతామన్నారు. డిజైనర్లు జీవన ప్రమాణాలను పెంచే నిశ్శబ్ద శిల్పులు అన్నారు. ప్రతి పౌరుడిపై, సమాజంపై మన పనితీరు చెరగని ముద్ర వేస్తుందన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, నగర్కర్నూల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆస్పిరేషన్ టాయిలెట్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో ఈ టాయిలెట్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. మొక్కలు నాటిన ఎమ్మెల్యే వనమహోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రత పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాస్, కౌన్సిలర్లు కుక్కల మోహన్, ఏర్పుల పరమేశ్, బొబ్బలి సందీప్ రామ్రెడ్డి, దేశపాక లతా రాజేష్, కో-ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, ఎస్.కే. ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.





## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. ఆసక్తికరంగా టీజర్!

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## 'పెద్ది' రీలోడెడ్.. 5 నిమిషాల కొత్త సీన్లతో థియేటర్లలోకి రామ్ చరణ్ స్పోర్ట్స్ డ్రామా!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.

## కాజల్ అగర్వాల్ 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ విడుదల.!



బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పదే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ ఉ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పదే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.



## విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్: గ్రాండ్‌గా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు!

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి అధికారికంగా శ్రీకారం చుట్టుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు ఈరోజు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి సందడి చేశారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## కోలీవుడ్‌లో ఫెస్టివల్ ఫైట్.. దీపావళికి తలపడుతున్న రజనీకాంత్, ధనుష్!

కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొనగా, డీల్ దాదాపు ఫైనల్ స్టేజ్‌లో ఉంది. అంతేకాదు, ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ క్లాష్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com